
# బాలత్రిపురసుందరిదేవిగా..



రాంపల్లిలోని శ్రీ మహంకాళి అమ్మవారిని సోమవారం మంత్రి మల్లారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం నిర్వాహకులు మంత్రిని, చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు



మేడ్చల్ పట్టణంలోని మైసమ్మ ఆలయంలో అమ్మవారికి భవానీమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు



కీసరగుట్టలో అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనం



పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో గాయత్రిమాతగా భక్తులకు అమ్మవారు దర్శనం



దేవీశరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా బోడుప్పల్ లో బాల త్రిపురసుందరిగా భక్తులకు దర్శనమిచ్చిన మాతా నిమిషాంబికా అమ్మవారు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**శామీర్‌పేట, అక్టోబర్ 16:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుర్క కుమార్‌యాదవ్ సూచించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ పంచాయతీ ప్రాంగణంలో మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 180 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మరో 70 మందిని ఆపరేషన్ నిమిత్తం రిఫర్ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మనిష్, రవితేజ, రవిబాబు, విజ్ఞ, సంగీత, అలైక్య, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, సత్యనారాయణ, సుజాత, ప్రజలు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ గుర్క కుమార్‌యాదవ్



శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీలోని గాయత్రి మహాక్షేత్రంలో కంచి కామాక్షిదేవిగా అమ్మవారు

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE. MEDCHAL. AT: MEDCHAL**

O.S. No. 561 of 2023

Between:

Salandri Narasimha S/o. Late Salandri Chithaiah, aged about 59 years, Occ: Agriculture, R/o. H. No 3-54, Ravalkole Village, Medchal Mandal, Medchal Malkajgiri District. ... Plaintiff

AND

1. Maraboina Yadaiah S/o. Late Maraboina Pochaiah, aged about 53 yrs, Occ: Agriculture, R/o. H. No. 4-82, Ravalkole Village, Medchal Mandal, Medchal Malkajgiri District.
1. The Tahsildar/MRO, Medchal Mandal, Medchal Malkajgiri District.
2. All Concerned ... Defendants

That the General public hereby informed that the Plaintiff herein filed the above suit for declaration to declare the plaintiff is the legal heir of the deceased Salandri Chithaiah who died on 20-01-2012 in respect of suit schedule property therein which is clearly shown hereunder.

That the above suit is posted on 20-10-2023 for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said court at 10:30 A.M on 20-10-2023 either personally or through an Advocate and submit their claims, otherwise the matter will be decided exparte.

**SCHEDULE PROPERTY**

All that the house property bearing No. 3-54, admeasuring 100 Sq. yards, situated at Ravalkole Village, Medchal Mandal, Medchal Malkajgiri District., bounded by: North: 20 feet Road, South: Open Place of Amarakonda Pochamma, East: 6 fee lane, West: House of Peddagolla Mallesh.

**// By Order of the Court //**

Sd/- **A.SRINIVAS**

(TS/2010/2006)

Advocate,

Off: beside Bank of Baroda, Medchal Municipality, Medchal Mandal, Medchal Malkajgiri District.

Counsel for Plaintiff



## శుభవార షాపింగ్ మాల్ ప్రారంభం

**శామీర్‌పేట, అక్టోబర్ 16 :** తూంకుంట మున్సిపాలిటీ హకీంపేట–సింగాయిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన శుభవార షాపింగ్ మాల్‌ను సోమవారం మంత్రి మల్లారెడ్డి, యాంకర్, సినీనటి అనుసూయభరద్వాజ్‌లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, కౌన్సిలర్లు రాజ్‌కుమార్‌యాదవ్, సురేశ్, మాజీ ఎంపీపీలు చంద్రశేఖర్‌యాదవ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్‌రెడ్డి, శుభవార షాపింగ్ మాల్ యజమాని గాంధీ, సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్యదర్శి నవీన్ నికోలస్ తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 16:** చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి నవీన్ నికోలస్ సూచించారు. మండల పరిధి అవుషాపూర్ ప్రిన్సిటన్ కళాశాలలోని జగద్గిరిగుట్ట గురుకుల పాఠశాలలో జరిగిన 9వ జోనల్ స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి శ్రీదేవి, ప్రిన్సిపాల్ ఏఆర్‌లక్ష్మి, అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు

**శామీర్‌పేట, అక్టోబర్ 16:** ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీటీసీలు కోరారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూ అలియాబాద్ గ్రామంలోని పెద్దకాలువ(మురుగునీటి కాలువ) ప్రధాన సమస్యగా మారిందన్నారు. మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీటీసీ సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనితలాలయ్య, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీడీవో వాణి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## రేపు పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

**కీసర, అక్టోబర్ 16:** కీసరలోని శివాజీనగర్‌కాలనీలో ఈనెల 17,18తేదీల్లో శ్రీ పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.వేదపండితులు వెంపటి సాయికిరణ్ శర్మ, వెంపటి సందీప్‌శర్మల ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 17వ తేదీ గురువందనంతో పూజలుప్రారంభం అవుతాయన్నారు.18నఉదయం10. 30 గంటలకు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంను నిర్వహిస్తామన్నారు.

